JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | గురువారం 29-01-2026
Medchal - Malkajgiri | Thursday 29-01-2026
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 243
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 243 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com





2 లో

## సమ్మక్క శౌర్యం.. సారలమ్మ ధైర్యం
## అణచివేతపై ధిక్కార స్వరం
## పెత్తందార్ల పై పోరాట భాస్వరం
## మన వన దేవతల చరితం
# సదా స్ఫూర్తిదాయకం

ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచే మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ మహాజాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం మహాజాతరను అత్యంత వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



# కుప్పకూలిన పవార్ విమానం
## స్పాట్ లో ఆరుగురు డెడ్

మహారాష్ట్రలోని బారామతి జిల్లాలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విమానం కుప్పకూలింది. ఆయన బారామతి పర్యటనలో ఉన్నారు. ల్యాండింగ్ సమయంలో విమానంలో సాంకేతిక లోపం ఏర్పడిందని సమాచారం, దీని కారణంగా విమానం పైలట్ నియంత్రణ కోల్పోయి అకస్మాత్తుగా కుప్పకూలింది. ప్రమాద వీడియో చాలా భయంకరంగా ఉంది. అంతటా పొగ కమ్ముకున్న దృశ్యం కనిపిస్తోంది. ప్రమాద వీడియో చూసి స్థానికులు వణికిపోయారు. ఘటనాస్థలానికి చేరుకుని సహాయం చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని స్థానికులు చెబుతున్నారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ దుర్ఘటన గురించి తెలిసి ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**జయభేరి, ముంబై, జనవరి 28 :**

అజిత్ పవార్ మరణ వార్తతో మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో విషాదం నెలకొంది. ఢిల్లీలోని శరద్ పవార్ నివాసం, 6 జనపథ్‌లో ప్రజలు రావడం ప్రారంభించారు. అజిత్ పవార్ స్నేహితులు, బంధువులు, ఆయన భార్య సునేత్రా పవార్, సోదరి సుప్రియా సూలే అందరూ ఢిల్లీలోని నివాసంలో ఉన్నారు, అయితే శరద్ పవార్ ప్రస్తుతం ముంబైలో ఉన్నారు. సుప్రియా సూలే కొద్దిసేపట్లో ముంబైకి బయలుదేరనున్నారు.

**బారామతికి చెందిన ప్రముఖ నాయకుడు అజిత్ పవార్**

అజిత్ పవార్ మహారాష్ట్రలోని బారామతి ప్రాంతానికి చెందిన అత్యంత ప్రభావవంతమైన మరియు ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకుడు. ఆయన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (NCP)తో సంబంధం కలిగి ఉన్నారు మరియు చాలా కాలంగా బారామతి అసెంబ్లీ స్థానం నుండి వరుసగా గెలుపొందారు, దీని కారణంగా ఆయన ప్రజాదరణ, ఓటు బ్యాంకు చాలా బలంగా ఉన్నాయి. దశాబ్దాలుగా బారామతి పవార్ కుటుంబానికి రాజకీయ కేంద్రంగా ఉంది, ఇందులో శరద్ పవార్, సుప్రియా సూలే, అజిత్ పవార్ అందరూ రాజకీయంగా ఉన్నారు. అందుకే చాలా సంవత్సరాలుగా ఆ ప్రాంతంలోని ఓటర్లు పవార్ కుటుంబానికి చెందిన నాయకులకే ఓటు వేస్తున్నారు. అజిత్ పవార్ ప్రయాణించిన విమానం పేరు Learjet45. బాంబార్డియర్ కంపెనీ తయారు చేసిన Learjet45 ఫేమస్ ప్రైవేట్ కమర్షియల్ విమానం. ఇది సాధారణంగా VIP ప్రయాణాలు, కార్పొరేట్ ప్రయాణాలు, చార్టర్ విమానాల కోసం ఉపయోగిస్తారు. ఈ విమానం సౌకర్యవంతంగా ఉండటంతో పాటు అత్యంత వేగంగా వెళుతుంది.

...మిగతాది 2 లో



2 లో

## ఒక్కరు.. ఇద్దరు కాదు...
## ఏకంగా 148 మందితో నెట్‌వర్క్
# తీగ లాగితే డొంకే కదిలింది

ఎన్ని సీరియస్ వార్నింగ్‌లు ఇస్తున్నా.. ఎంత మందిని అరెస్టు చేస్తున్నా.. ఎంతగా నిఘా పెడుతున్నా డ్రగ్స్ కేసులు మాత్రం ఆగడం లేదు. ఇటీవల పలువురు వ్యక్తులతోపాటు.. ముఖ్యంగా కాలేజీ స్టూడెంట్స్ డ్రగ్స్ కేసుల్లో పట్టుబడడం ఆందోళన కలిగిస్తోంది. అయితే.. హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ వినియోగం ఎంత లోతుగా పాతుకుపోయిందో లంగర్‌హౌస్ పోలీసుల తాజా దాడులతో బహిర్గతమైంది. కేవలం కొద్దిమందితోనే కాదు.. వంద మందికి పైగా వినియోగదారులతో విస్తరించిన భారీ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. డిసెంబర్ 12న లంగర్‌హౌస్ పరిధిలో గంజాయి విక్రయంపై అందిన నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు ప్రత్యేక దాడులు చేపట్టారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించిన వికుంతరావును అదుపులోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతడి మొబైల్ ఫోన్ కాంటాక్ట్ లిస్ట్‌లో రాజ్ గౌడ్, సాగర్ సహా మొత్తం 148 మంది డ్రగ్స్ వినియోగదారుల వివరాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో అమ్మాయిలు కూడా ఉన్నట్లు సమాచారం.

# విచారణకు రండి...
## దానం, పాడె కౌశిక్ లకు స్పీకర్ ఆఫీసు నోటీసులు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవార నోటీసులు జారీ చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సైతం స్పీకర్ నోటీసులు జారీ చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. జనవరి 30న విచారణకు హాజరు కావాలని తన నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ గుర్తు మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారని,



2 లో



## మైక్రో బ్రూవరీల అనుమతుల్లో భారీ అవినీతి
● మాజీ మంత్రి హరీష్ రావు

2 లో

# ఏపీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారు
## ఈసారి ఆ శాఖ బడ్జెట్ కూడా..

**జయభేరి, విజయవాడ, జనవరి 28 :**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అసెంబ్లీ వర్గాలకు బుధవారం అధికారిక సమాచారం అందింది. ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 12వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు మొత్తం ఈ తీర్మానంపై సభ్యులు




2 లో

విస్తృతంగా చర్చ జరపనున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభలో మాట్లాడనున్నారు. ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ ప్రణాళికలపై సీఎం కీలక ప్రసంగం చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫిబ్రవరి 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు.



## ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మొదటిపేజీ తరువాయి

## సదా స్ఫూర్తిదాయకం



గిరిజన ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు జరిగే ఈ పండుగను వన దేవతల మహోత్సవంగా జరుపుకోవాలని అన్నారు. కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చే ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘనంగా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేలా, గతంలో ఎప్పుడూ లేనివిధంగా భారీగా నిధులు కేటాయించి మేడారం ఆలయాన్ని ప్రజా ప్రభుత్వం పునర్నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. రూ.250 కోట్లతో ఆలయ ప్రాకారం విస్తరణతో పాటు సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలను విశాలంగా నిర్మించామని అన్నారు. గిరిజన ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ఆధునీకరించి, నలుదిశలా తోరణాలను నిర్మించడమే కాకుండా, లక్షలాదిగా నిరంతరం మేడారానికి తరలివస్తున్న భక్తులకు ఇబ్బంది లేకుండా రోడ్లు, శాశ్వత మౌలిక వసతుల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేందుకు, ఆదివాసీల ఆచారాల పరిరక్షణను ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మేడారం తల్లుల స్ఫూర్తితో జరిపిన ప్రజాస్వామ్య పోరాటం ఫలితంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని వనదేవతల దీవెనలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తల్లుల చెంత ప్రజా ప్రభుత్వం రాష్ట్ర మంత్రిమండలి సమావేశం నిర్వహించిందన్నారు. జనంకోసం ప్రాణాలైనా ఇవ్వాలనే సందేశం ఇచ్చిన మేడారం సమ్మక్క, సారలమ్మ తల్లుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధికి పునరంకితమవుతామని అన్నారు. నాలుగు రోజుల పండుగను ఘనంగా నిర్వహించేందుకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అమెరికా నుంచి ఫోన్‌లో మాట్లాడి ముఖ్యమంత్రి ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అధికారులు నిర్విరామంగా భక్తులకు అందుబాటులో ఉంటూ మహాజాతర వైభవంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గిరిజనులు, ఆదివాసీలు, అన్ని రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు అంతే భక్తి శ్రద్ధలతో వన దేవతలను దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకోవాలని, జంపన్న వాగులో పుణ్యస్నానాలను ఆచరించాలని అన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తులు సహకరించాలని కోరారు.

## తీగ లాగితే డొంకే కదిలింది

మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అద్దె గదిని కేంద్రంగా చేసుకుని ఈ డ్రగ్స్ దందా కొనసాగుతున్నట్లు దర్యాప్తులో తేలింది. అక్కడి నుంచి 5 కిలోల గంజాయి, 5 కిలోల హాష్ ఆయిల్, 227 హాష్ ఆయిల్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ప్యాకింగ్‌కు ఉపయోగించే పరికరాలు, డిజిటల్ తూకపు యంత్రం, మొబైల్ ఫోన్లు, నగదు కూడా లభ్యమయ్యాయి. ఈ నెట్‌వర్క్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేసిన వ్యక్తితో పాటు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సహా పలువురు వినియోగదారులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. డ్రగ్స్‌ను ఒడిశా నుంచి తీసుకువచ్చి హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతాల్లో సప్లై చేసినట్లు నిర్ధారించారు. 148 మంది వినియోగదారుల వివరాలు లభించడంతో కేసు పరిధి మరింత అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకుని, పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్స్ వినియోగదారులను పిలిపించి కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. అదే సమయంలో వినియోగదారుల తల్లిదండ్రులను కూడా కౌన్సెలింగ్‌కు పిలిపించారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లల ప్రవర్తనలో అకస్మాత్తుగా వచ్చే మార్పులు, ఒంటరిగా ఉండడం, మూడ్ స్వింగ్స్, అనవసర ఖర్చులు వంటి లక్షణాలను ఎలా గుర్తించాలో వివరించారు. పిల్లలతో నిరంతరం సంభాషణ, స్నేహపూర్వక వాతావరణం, మానసిక ఒత్తిడిని పంచుకునే అవకాశం కల్పించాలంటూ సూచించారు. డ్రగ్స్ వినియోగం కేవలం వ్యక్తిగత సమస్య కాదు.. కుటుంబాలను, సమాజాన్ని కుదిపేసే ప్రమాదమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటన నగరంలో డ్రగ్స్ ముప్పు ఎంత తీవ్రమైందో మరోసారి స్పష్టంగా చూపిస్తోంది.

## కుప్పకూలిన పవార్ విమానం

**మోడీ సంతాపం**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమానం ఘోర ప్రమాదానికి గురైంది. జిల్లా పరిషత్ పంచాయతీ సమితి ఎన్నికల కోసం అజిత్ పవార్ బారామతిలో ఐదు నుంచి ఆరు సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ఈ సమావేశాల కోసం అజిత్ పవార్ వెళుతుండగా ఆయన విమానం ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన తర్వాత భయంకరమైన వీడియో ఒకటి బయటకు వచ్చింది, అందులో విమానం పూర్తిగా ముక్కలైంది. , అజిత్ పవార్ విమానం ల్యాండింగ్ అవుతున్న సమయంలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సహా ఆరుగురు దుర్మరణం చెందారని DGCA ప్రకటన చేసింది బారామతిలో అజిత్ పవార్ నాలుగు సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ఈ సమావేశాల కోసం ఆయన ఎప్పటిలాగే ఉదయాన్నే బయలుదేరారు. విమానం ప్రమాదానికి గురైంది. మృతుల్లో ఇద్దరు పైలెట్లు , మరో ఇద్దరు అధికారులు ఉన్నారు. హుటాహుటిన బారామతికి బయలుదేరారు అజిత్ పవార్ కుటుంబ సభ్యులు. ఉదయం 8 గంటల 45 నిముషాలకు రన్ వే కు 100 అడుగుల ముందే విమానం కుప్పకూలింది. విమానం కూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయి. ఏం జరుగుతోందో అర్థమయ్యేలోగా మొత్తం అక్కడ బూడిద మిగిలింది. సహాయం చేసేందుకు స్థానికులు పరుగులు తీశారు కానీ ప్రయోజనం లేకపోయింది. ఊహించని ప్రమాదం చూసి స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. విమానంలో సాంకేతిక లోపంవల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక సమాచారం. మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాద ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు, పరిస్థితులపై ఆరా తీశారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. అజిత్ పవార్ ప్రజల నాయకుడిగా, గ్రాస్‌రూట్ స్థాయి వరకు బలమైన అనుబంధం కలిగిన వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారని మోదీ పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజల సేవలో అహర్నిశలు శ్రమించిన కష్టజీవిగా ఆయనకు విశేష గౌరవం ఉందని పోస్టులో రాసుకొచ్చారు. పాలనా వ్యవహారాలపై ఆయనకు ఉన్న అవగాహన, పేదలు అణగారిన వర్గాలను శక్తివంతం చేయాలన్న తపన విశేషమని ప్రధాని ట్వీట్ చేశారు. అజిత్ పవార్ అకస్మాత్తుగా కన్నుమూయడం షాక్‌కు గురిచేసిందని, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన సానుభూతి అని మోదీ తెలియజేశారు.

# అత్యంత వైభవంగా మేడారం జాతర ప్రారంభం

- జాతరలో 450 సీసీ కెమెరాలు, 20 డిస్ ప్లే ప్యానెల్స్, క్లౌడ్ కౌంటింగ్ కెమెరాలు ఏర్పాటు
- జాతరకు వెళ్ళే దారిలో ప్రతి నాలుగు కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఔట్ పోస్ట్ ఏర్పాటు
- వైద్య సేవల కోసం 50 పడకల ఆసుపత్రి.. 30 హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేశారు



**జయభేరి, హైదరాబాద్ (వరంగల్) :**

ప్రతి రెండేళ్లకోసారి నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే మేడారం మహాజాతర సంబురానికి సర్వం సిద్ధమైంది. మహాజాతర కోసం మేడారం ప్రాంగణమంతా సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. నేటినుంచి నాలుగు రోజులపాటు మేడారంలో మహాజాతర జరగనున్నది. జాతర తొలిఘట్టంలో భాగంగా బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెపైకి తీసుకువచ్చారు. ఇప్పటికే కొత్తగూడ మండలం పూనుగుండ్ల నుంచి బయలుదేరిన పగిడిద్దరాజు, ఏటూరునాగరం మండలం కొండాయి నుంచి బయలుదేరిన గోవిందరాజులు కూడా బుధవారమే చేరుకుంటారు. ఇక్కడినుంచి మొదలయ్యే మహాజాతరలో ఈనెల 29న రెండవరోజైన గురువారం సాయంత్రం మహాఘట్టానికి తెర లేవనున్నది. ఈనెల 30వ తేదీన తల్లులు ఇద్దరు కూడా గద్దెలపై కొలువై ఉండడంతో భక్తజనం తమ మొక్కులను చెల్లించుకుంటారు. నాలుగవ రోజైన శనివారం సాయంత్రం దేవతలు వారివారి ప్రాంతాలకు తిరుగుముఖం పట్టడంతో జాతర ముగుస్తుంది.కొత్తగా...సరికొత్తగా... మంత్రి సీతక్క చొరవ..సీఎం నిధులుఈసారి మహాజాతర కొత్తగా, సరికొత్తగా భక్తులకు కనువిందు చేస్తున్నది. శాశ్వత నిర్మాణాల పేరిట ఆధునీకరించడంతో మేడారం ధగధగలాడుతున్నది.

ఈసారి మేడారం జాతర కోసం మంత్రి సీతక్క చొరవతో సీఎం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేశారు. సుమారు 150 కోట్లతో పనులు చేపట్టడంతో మేడారం కొత్త శోభను సంతరించుకున్నది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏకంగా మేడారంలోనే కేబినెట్ సమావేశం నిర్వహించడం, కొత్తగా పనులు చేపట్టడంతో జాతరపై భక్తుల్లో ఆసక్తి, అంచనాలు పెరిగిపోయాయి. 1944 నుంచి ప్రభుత్వం జాతరను నిర్వహిస్తున్నా, 1967లో దేవాదాయ శాఖ తన ఆధీనంలోకి తీసుకున్నది. 1998లో మేడారం జాతరను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించింది. అప్పటినుంచి భక్తులు భారీగా పెరగడంతో జాతీయ పండుగగా గుర్తించాలని డిమాండ్ పెరిగింది.

ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 150 కోట్లు కేటాయించి జాతరను ఆధునీకరించడంతో మైలురాయిగా నిలవనున్నది. మంత్రి సీతక్క జాతరలోనే తిష్ట వేసి పనులను పర్యవేక్షిస్తున్నారు. మహాజాతరకు తరలివచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జాతరను 8 జోన్లు, 42 సెక్టార్లుగా విభజించింది. వివిధ శాఖలకు చెందిన 42 వేల 27 మంది ఉద్యోగులను జాతర విధులకు నియమించింది. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా చూసేందుకు పోలీసులు ప్రత్యేకంగా ఎఐ టెక్నాలజీని వినియోగిస్తున్నారు.జాతరలో తప్పిపోతున్న భక్తులను సులువుగా గుర్తించేందుకు వీలుగా ఈసారి జియోట్యాగ్ బెస్ట్ మిస్సింగ్ పర్సన్ ట్రాకింగ్ సిస్టమ్ ను తీసుకువచ్చారు. అలాగే పాత నేరస్థులను గుర్తించేందుకు ఆసుపత్రి ఏరియా, పార్కింగ్ ప్రాంతాల్లో ఫేస్ రికగ్నైజింగ్ కోసం టెక్నాలజీ వినియోగిస్తున్నారు. అనుమానితులను గుర్తించేందుకు వీలుగా రియల్ టైమ్ అలెర్ట్ సిస్టమ్ సిద్ధం చేశారు. ఇదేకాకుండా జాతరలో 450 సీసీ కెమెరాలు, 20 డిస్ ప్లే ప్యానెల్స్, క్లౌడ్ కౌంటింగ్ కెమెరాలు ఏర్పాటు చేశారు. జాతరకు వెళ్ళే దారిలో ప్రతి నాలుగు కిలోమీటర్లకు ఒకటి చొప్పున ఔట్ పోస్ట్ ఏర్పాటుచేశారు. వీటితో పాటుగా మొబైల్ పెట్రోలింగ్ టీమ్ లు, మఫ్టీ టీమ్ లు ఉన్నాయి. జాతరలో విధుల నిర్వహణకు 13వేల మందిని కేటాయించారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్పీ, డీసీపీ, ఎసిపిలకు కూడా డ్యూటీలు వేశారు.ఆర్టీసీ ప్రాంగణం దాకా వచ్చి వెళ్లలేని భక్తుల కోసం ఇంటికే బస్సు పంపే ఏర్పాట్లు చేసింది. ఎక్కడైనా 30 మంది భక్తులు ఉన్నట్లయితే అక్కడికి ఆర్టీసీ బస్సును పంపించనున్నారు. మేడారం ప్రసాదాన్ని భక్తులకు ఇంటికే అందించేందుకు వీలుగా కార్గో సర్వీస్ అందిస్తున్నది. ఇదే కాకుండా మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులను తరలించేందుకు వీలుగా 4 వేల బస్సులను ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రం నలుమూలల నుంచి 20 లక్షల మందికి జాతరకు తరలించేందుకు లక్ష్యం పెట్టుకుంది. 50 పడకల ఆసుపత్రి...30 హెల్త్ క్యాంపులు జాతరలో వైద్య సేవల కోసం 50 పడకల ఆసుపత్రి..30 హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేశారు. వైద్య సేవలు అందించేందుకు 5192 మంది మెడికల్, పారా మెడికల్ సిబ్బందిని నియమించారు.



## వనమెల్లా జనమే.. గద్దెపైకి సారలమ్మ.. మేడారంలో అద్భుత దృశ్యం..

మేడారం మహా జాతరలో అసలైన ఘట్టం ఆవిష్కృతం అయింది. కన్నెపల్లి నుంచి డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలు, లక్షలాది భక్తుల నీరాజనాల నడుమ సారలమ్మ గద్దెపైకి తీసుకువచ్చారు పూజారులు. అటు కొండాయి నుంచి గోవిందరాజును, పునుగొండ్ల నుంచి పగిడిద్దరాజును మేడారంలోని గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్ఠించడంతో జాతర అంకురార్పణ జరిగింది. ఇక రేపు సాయంత్రం జాతరలో మరో అద్భుత ఘట్టం..! చిలకలగుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకోవడంతో.. జాతర తారాస్థాయికి చేరుకుంటుంది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగునున్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి భక్తులు క్యూ కడుతున్నారు. ఇప్పటికే జంపన్నవాగు జనసంద్రంగా మారింది. 'సల్లంగ సూడు తల్లీ' అంటూ.. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. తమ కోర్కెలు తీర్చమని అమ్మవార్లకు చీర, సారెతో పాటు నిలువెత్తు 'బంగారం' సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. జనవరి 31 వరకు నాలుగు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాలకు దాదాపు మూడు కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ.. నిరంతరం భద్రతా పర్యవేక్షణకు చర్యలు చేపట్టింది.

## మైక్రో బ్రూవరీల అనుమతుల్లో భారీ అవినీతి

- మాజీ మంత్రి హరీష్ రావు



**జయభేరి, హైదరాబాద్, జనవరి 28 :**

అబ్కారీ శాఖలో అవినీతి జరుగుతుంది. రాష్ట్రంలో మైక్రో బ్రూవరీస్ 110 అప్లికేషన్లు వచ్చాయి. 110 అప్లికేషన్లలో 25 ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. మంత్రి కోటా 4 ముఖ్య నేత కోటా 21 సెలెక్ట్ చేసుకున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 మొదట ఇస్తారట. ఈ మధ్య ముఖ్య నేతకు తోడై నీడై ఇంట్లోనే ఉంటాడు ఆ నాయకుడు. ఈ మధ్య వార్తల్లో ఉన్నారు. కారు నేరుగా ముఖ్య నేత ఇంట్లోకి వెళ్తుంది. ఈ మధ్య ఆ ముఖ్య నేత తిరుపతి వెళ్తే కూడా నీడగా ఉన్నాడు వెంటే ఉన్నాడు. ఒక్కొక్క బ్రూవరీకి ఒక్క కోటి 80 లక్షల ధర నిర్ణయించారు. ఒక్కటీన్నర ముఖ్యనేతకు మిగతా 30 లక్షలు తోడు నీడకు. 21 తోడు నీడ ఫైనల్ చేసుకున్నారు, 4 మంత్రి ఫైనల్ చేసుకున్నారు. 110 అప్లికేషన్లు వచ్చాయి అంటున్నారు కదా వైన్స్ లకు లాటరీ తీసినట్టు ఎందుకు లాటరీ తీయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడు లేని విధంగా లిక్కర్ సరఫరా చేసే సంస్థలకు రూ. 4500 కోట్లు బకాయిలు పడ్డారని అన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**జయభేరి, హైదరాబాద్, జనవరి 28 :**

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. ఆటో యూనియన్ల నాయకులతో బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో సమావేశం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటోడ్రైవర్లకు ఇస్తామన్న రూ. 12 వేలు వెంటనే ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఇతర జిల్లాల ఆటో డ్రైవర్లకు ఇబ్బంది కలిగించటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అన్ని ఆటో సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు. అవసరమైతే కార్మిక శాఖ మంత్రి ని కలుస్తామన్నారు. చట్టబద్ధమైన అనుమతులు ఉన్నప్పటికీ జిల్లాల నుంచి వచ్చే ఆటో డ్రైవర్లను అడ్డుకోవటం సరికాదన్నారు. కార్మికుల భద్రతతో పాటు వారి ఉపాధి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో జిల్లాల నుంచి వచ్చే ఆటో డ్రైవర్లపై జరుగుతున్న దాడులు, వేధింపులు తక్షణమే అరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమస్యపై సంబంధిత పోలీస్, రవాణా శాఖ అధికారులతో మాట్లాడి జిల్లాల ఆటో డ్రైవర్లకు పూర్తి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో కార్మికుల పక్షాన తెలంగాణ జాగృతి ఎప్పుడూ నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సమావేశంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ఆటో జాగృతి అధ్యక్షుడు ఎంఏ సలీమ్, ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ఐ ఎన్ టీయూసీ జనరల్ సెక్రెటరీ మల్లేశం గౌడ్, టీ ఏడీఎస్ ప్రెసిడెంట్ సత్తిరెడ్డి, టీ ఎన్ టీయూసీ స్టేట్ ప్రెసిడెంట్ యాదగిరి, జీ యూ టీఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, బీ ఆర్టీయూ అధ్యక్షుడు పరశురాముడు, తెలంగాణ జాగృతి నాయకులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విచారణకు రండి...

ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గతంలో ఫిర్యాదు చేయడం తెలిసిందే. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన దానం నాగేందర్, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం నాగేందర్ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ సైతం చేయడం అప్పట్లో రాజకీయ వర్గాల్లో దుమారం రేపింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కూడా క్రమశిక్షణారాహిత్యం,ఇతర రాజకీయ కారణాలతో ఫిర్యాదులు అందాయి. హైకోర్టు గతంలోనే ఫిరాయింపుల ఫిర్యాదులపై నిర్ణీత కాలపరిమితిలోగా చర్యలు తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించిన క్రమంలో దానం నాగేందర్‌తో పాటు కౌశిక్ రెడ్డికి సైతం నోటీసుల జారీకి ప్రాధాన్యత ఏర్పడింది. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదులు వచ్చాయి. విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లగా చర్యలు తీసుకోవాలని, లేక ఆయన నిర్ణయం తెలపాలని స్పీకర్ ను కోర్టు పలుమార్లు ఆదేశించింది. అనర్హత పిటిషన్లు ఎదుర్కొన్న వారిలో బండ్ల కృష్ణ మోహన్, అరికపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్యలకు తెలంగాణ స్పీకర్ ఇదివరకే క్లీన్ చిట్ ఇచ్చారు. వీరిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గుర్తిస్తున్నట్లు ప్రకటించడం తెలిసిందే. మిగతా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ లకు సంబంధించి స్పీకర్ విచారణ చేయాల్సి ఉంది.

## ఏపీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారు

అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ సారి ప్రత్యేకంగా ఇరిగేషన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం. కొత్తగా తీసుకువచ్చిన ఇరిగేషన్ బడ్జెట్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు సభలో ప్రవేశపెడతారు. 18 లేదా 20 పనిదినాల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే ఆలోచనలో ఉంది ఏపీ ప్రభుత్వం. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఇప్పటికే అసెంబ్లీ వర్గాలకు సమాచారం అందింది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు, విధాన నిర్ణయాలు, అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ జరగనుంది.

# వైభవోపేతం శ్రీలక్ష్మీ నరసింహుడి బ్రహ్మోత్సవం

- స్వస్తివాచనంతో ప్రారంభమైన పాతగుట్ట బ్రహ్మోత్సవాలు
- 30న ఎదుర్కోలు, 31న కల్యాణం, ఫిబ్రవరి 1న రథోత్సవం

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 28:**



యాదగిరిగుట్ట దేవస్థానం అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం స్వస్తివాచనంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురారోపణం, మృత్సం గ్రహణంను అర్చకులు,వేదపండితులు, పారాయణికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పలు రకాల స్వామివారి అలంకార సేవలను చేపట్టనున్నారు. వచ్చే నెల 3వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో ఈనెల 30న ఎదుర్కోలు, 31న తిరుకల్యాణం, ఫిబ్రవరి 1న దివ్యవిమాన రథోత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.

బ్రహ్మోత్స వాల కోసం ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో స్పెషల్ లైటింగ్, భక్తులు సేద తీరడం కోసం చలువ పందిళ్లు, మంచినీటి వసతితో పాటు ఆలయానికి, కల్యాణ మండపానికి రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. యాదగిరిగుట్టలోని పాతగుట్ట చౌరస్తా నుండి పాతగుట్ట ఆలయం వరకు ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు పోలీసులతో ప్రత్యేక నిఘా, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సవాల సందర్భంగా భక్తులచే నిత్యం జరిగే ఆర్జిత సేవలు, నిత్య, శాశ్వత, మొక్కు కల్యాణాలు, సుదర్శన నారసింహ హోమం వంటి పూజలను తాత్కాలికంగా రద్దు చేశారు. ఉత్సవాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.వినోద్‌రెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సవాల్లో నేడు..**

పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ఉదయం ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట, వేదపారాయణాలు, సాయంత్రం భేరిపూజ, దేవతాహ్వానం కార్యక్రమాలు జరగనున్నట్టు అధికారులు తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..

- ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి
- కారులో బయల్దేరిన 8 మంది స్నేహితులు..
- గమ్యం చేరకుండానే..

**జయభేరి, మేడిపల్లి, జనవరి 28 :**





మేడిపల్లి పీఎస్ పరిధిలో అర్ధరాత్రి అతివేగంగా వచ్చి నడుపుతూ పిల్లర్ నెంబర్ 97 ను కారు ఢీ కొంది. ప్రమాద సమయంలో కారులో 8 మంది విద్యార్థులు వున్నారు. ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. మిగిలిన ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. వీరంతా వనపర్తి జిల్లాకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులుగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ మేడిపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పై వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి పిల్లర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు యువకులు అక్కడి కక్కడే మృతి చెందగా.. మరి కొందరు గాయపడ్డారు. గమనించిన స్థానికులు వారిని హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి చెందిన ఘటన హైదరాబాద్ నగర సమీపంలోని ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పై వెలుగు చూసింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. అయితే ప్రమాద సమయంలో సుమారు 8 మంది విద్యార్థులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక హాస్పిటల్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయి వరుణ్, నిఖిల్, వెంకట్, రాకేశ్, యశ్వంత్, సాత్విక్, హర్షవర్ధన్, అభినవ్ అనే 8 మంది యువకులు కారులో బుధవారం ఉదయం మౌలాలి నుంచి పోచారం వైపు వెళ్తున్నారు. అయితే కారు వేగంగా ఉండడంతో ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాగానే అదుపుతప్పి 97వ పిల్లర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయి వరుణ్, నిఖిల్ అక్కడికక్కడే మృతి చెందగా.. వెంకట్, రాకేష్ స్వల్పంగా గాయపడ్డారు. మిగతా స్నేహితులకు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.స్థానికుల సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు గాయపడిన వెంకట్, రాకేశ్‌ను సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతదేహాలను వెలికితీసి పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఘటనా స్థలంలో ఉన్న కారును తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వక్ఫ్ బోర్డు ఆదాయానికి భారీ గండి

- బోడుప్పల్ కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ కమిటీపై తీవ్ర ఆరోపణలు

**జయభేరి, మేడిపల్లి, జనవరి 28 :**




బోడుప్పల్‌లోని సర్వే నెం.150 యందు గల మస్జీద్ ఈ కుతుబ్షాహీ అలంగీర్ కు సంబంధించిన వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ మస్జీద్ కమిటీపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ (TSRTC అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్), కోశాధికారి మహమ్మద్ అసిఫ్ అలీ (సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగి) వక్ఫ్ బోర్డు నిధులను తమ వ్యక్తిగత అవసరాలకు మళ్లించారని ముస్లింలు ఆరోపిస్తున్నారు. కమిటీ ఏర్పడిన సంవత్సరం నుండి నుంచి మస్జీద్‌కు వచ్చే చందాలు, డొనేషన్లు మస్జీద్ ఖాతాలో కాకుండా కమిటీ సభ్యుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మళ్లుతున్నాయని తెలుస్తోంది. ఇప్పటివరకు సుమారు పది నుంచి పదిహేను లక్షల రూపాయల వరకు నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై ముస్లింలు ప్రశ్నించగా, కమిటీ సభ్యులు సరైన వివరాలు వెల్లడించకుండా, దొంకాతిరుగుడు సమాధానాలు చెబుతూ ప్రశ్నలు అడిగిన ముస్లింలు భయభ్రాంతులకు గురిచేస్తూ వివరాలు కావాలంటే లేటర్ రాసి పాన్ కార్డు, ఆధార్ కార్డు సమర్పించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా, మస్జీద్ ముందు ప్రాంతంలో వక్ఫ్ బోర్డు లేదా మున్సిపల్ అనుమతులు లేకుండానే అనేక దుకాణాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం. ఆ దుకాణాల నుంచి వసూలు చేస్తున్న అద్దెను ఫోన్‌పే, గూగుల్‌పే వంటి ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా నేరుగా ప్రెసిడెంట్, కోశాధికారి వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లిస్తున్నారని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అద్దె ఆలస్యంగా చెల్లిస్తే దుకాణదారులను బెదిరింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని ముస్లింలు డిమాండ్ చేస్తున్నారు.






# అలియాబాద్ మున్సిపల్ లో 16 నామినేషన్లు

- మున్సిపల్ కార్యాలయంలో మొదలైన నామినేషన్ల స్వీకరణ

**జయభేరి, శామీర్ పేట్ :**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్ల పర్వాన్ని ప్రారంభించారు. ఇక అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పలు పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 20 వార్డులకు గాను తొలిరోజు 16 నామినేషన్లు స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుండి 7, బీజేపీ నుంచి 2, బిఆర్ ఎస్ నుంచి 5, జనసేన నుంచి 2 నామినేషన్లు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 30 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉన్నందున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని ఆయన కోరారు.

# సివి రామన్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని సివి రామన్ ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బుధవారం బహుమతులు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాలలు ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జోబి థామస్ తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ అవతారమెత్తిన సీఐ

**జయభేరి, నల్లజర్ల :**

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల లో సి ఐ రాంబాబు విద్యార్థుల కోసం టీచర్ గా మారారు. విద్యార్థులలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కూల్లో విద్యార్థులను చూసి తన బాల్యం గుర్తుకు వచ్చిందని , తాను కూడా ఇలాగే కష్టపడి పైకి వచ్చానని తెలిపారు. విద్యార్థులకు అయన కొంతసేపు హైస్కూల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పారు.




# కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అవగాహన కార్యక్రమం

**జయభేరి, సైదాపూర్ :**

విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం హుజూరాబాద్ ఆధ్వర్యంలో సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో ఆర్బీఐ ప్రాజెక్టు, విడ్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన PMSBY, PMJJBY, APY, PMJDY, సుకన్య సమృద్ధి యోజన పథకాలు, Cyber క్రైమ్ హెల్ప్ లైన్ 1930 గురించి గ్రామపంచాయతీ పరిధిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ రాజశేఖర్, ఉపసర్పంచ్ కొమ్ములరాజు, గ్రామ కార్యదర్శి రావులశ్రీనివాస్, వార్డ్ మెంబర్స్ పైడిపల్లి సమ్మయ్య, దూల పోచయ్య, కొండబత్తిని విజయలక్ష్మి, తాళ్ల పెల్లి ఇంద్ర, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా BC point అశోక్, CFL కౌన్సిలర్స్ D. కిషోర్, G. అమరేందర్, B. కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# శాలువాతో సత్కరించి అభినందనలు



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముథోల్ నియోజకవర్గం భైంసా మున్సిపాలిటీకి ఇన్‌చార్జిగా బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని నియమించిన సందర్భంగా ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు డా. కిరణ్ కొమ్రేవార్, మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్, కోర్వ శ్యామ్ తదితరులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, పింగళి జోగిరెడ్డి, ఆంజనేయులు, శ్యామల శ్రీనివాస్, శేఖర్, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు వినతి పత్రం



**జయభేరి, ఉప్పల్ :**

మోటాటీ రెడ్డి మురియా మనసార కాపు స్వచ్ఛంద సంరక్షణ సంఘానికి సంబంధించిన సమస్యలపై సంఘ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘానికి సంబంధించిన భవనంలో ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం/వినియోగానికి సంబంధించిన అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యపై అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని సంఘ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల హన్మంతు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి రామకృష్ణ, ఉపాధ్యక్షులు నాయపు వెంకటేశ్వర్ రావు, మేకల దయాసాగర్ రెడ్డి, సుక్క చంద్రమోహన్, BRS పార్టీ నాయకులు ఆకుల మహేందర్, సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# నెరవేరిన కోరిక రామంతాపూర్‌కు పోలీస్ స్టేషన్

- రామంతాపూర్ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది
- నెరవేర్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు



**జయభేరి, ఉప్పల్ :**

రామంతాపూర్‌లో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం ద్వారా ప్రజలకు మరింత భద్రత, సత్వర న్యాయం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రామంతాపూర్ పోలీస్ స్టేషన్ ప్రారంభంతో శాంతిభద్రతలు మరింత మెరుగుపడతాయని, ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రాంత అభివృద్ధి, ప్రజల భద్రతే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.



## కాలనీలో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

జయభేరి, ఉప్పల్ :

సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సరస్వతీ నగర్ కాలనీలోని ఖాళీ స్థలంలో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగింది, అలాగే ఒక స్టోర్ రూమ్ నిర్మించడం జరిగింది. పనులు పూర్తి అయిన సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. స్థానికుల కోరిక మేరకు తొందర్లోనే ఇందులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో DE ఉమామహేశ్వరి, AE సూరజ్, వర్క్ ఇన్స్పెక్టర్, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాపూజీ నగర్, సరస్వతి నగర్, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

- యాదగిరిగుట్టలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 28:

మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు దాదాపు పూర్తి చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాలు, హెల్ప్ డెస్క్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోడ్ ఆఫ్ కండక్ట్ అందరూ ఫాలో అవుతూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని సూచించారు. దాఖలైన ప్రతీ నామినేషన్ తప్పులు లేకుండా చూడాలని, తిరస్కరణకు గురయ్యే అవకాశం లేకుండా ముందే తప్పులు లేకుండా చూసి నామినేషన్ దాఖలు చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. యాదగిరిగుట్టలో మొత్తం నాలుగు నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామని, అధికారులకు పలు సూచనలు చేశామని తెలిపారు. అంతకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీఆర్డీవో నాగిరెడ్డి, అధికారులు లింగస్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం

- తొలి రోజు దాఖలైన 15 నామినేషన్లు




జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 28:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. తొలి రోజైన బుధవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 12 వార్డులకుగానూ 15 మంది అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అసిస్టెంట్ అధికారి లింగ స్వామి తెలిపారు. కాంగ్రెస్ నుంచి 8, బీఆర్ఎస్ నుంచి 5, సీపీఐ నుండి ఒకరు, ఇండిపెండెంట్ ఒకరు నామినేషన్ వేసినట్లు అధికారులు తెలిపారు. నేడు, రేపు అధికంగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశముందని తెలిపారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు తప్పులు లేకుండా చూసుకోవాలని, ఏదైనా సందేహాలుంటే ఎలక్ట్రోరల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు.

## తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని చిన్న చింత కుంట మండల తహశీల్దార్ ఎల్లన్నను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. భూభారతిలో ఉత్తమ పనితీరుకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని కార్యలయంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకటేష్, మొగిలన్న, ఎస్.శేఖర్, గూడూరు శేఖర్, జంగం రవి, మల్లాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త బ్యాంకర్ల సమ్మె విజయవంతం

జయభేరి, దేవరకొండ :




SBI OBC బ్యాంక్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT SBIOAHC శ్రామిక్, రియాజ్ SBISUHC సుమన్, ప్రవీణ్, నరసింహ, జీవన్ AIBEA ఈశ్వర్, పెన్షనర్స్ అసోసియేషన్ రామ్మోహన్, సేవా DGS సురేందర్, కెనరా బ్యాంక్ నాయకులు సిబ్బంది, బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు సిబ్బంది, సెంట్రల్ బ్యాంక్ నాయకులు సిబ్బంది, NDCC నాయకులు సిబ్బంది, TGB నాయకులు సిబ్బంది తదితర బ్యాంకులు నాయకులు సిబ్బంది పాల్గొనడం జరిగింది. సందర్భంగా అధ్యక్షుడు NVT మాట్లాడుతూ.. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (UFBU) ఆధ్వర్యంలో 9 బ్యాంకు ఉద్యోగుల అధికారుల సంఘాలు కలిసి 27 జనవరి, 2026న అన్ని భారతీయ బ్యాంకులలో బంద్ పాటించనున్నారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (AIBEA), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (AIBOC), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ (NCBE), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (AIBOA), బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (BEFI), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (INBEF), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ (INBOC), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ వర్కర్స్ (NOBW), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ ఆఫీసర్స్ (NOBO), బ్యాంకులలో 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. 2015లో 10వ బైపార్టైట్ సెటిల్మెంట్ /7వ జాయింట్ నోట్లో, IBA, ప్రభుత్వం అంగీకరించిన ప్రకారం, ప్రతి నెల 2వ, 4వ శనివారాలు సెలవుగా ప్రకటించబడ్డాయి, మిగిలిన శనివారాలు పూర్తి పని దినాలుగా ఉన్నాయి.

2022లో, ప్రభుత్వం మరియు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మిగిలిన శనివార్తాలను సెలవుగా ప్రకటించడానికి పని సమయాన్ని పెంచడం గురించి UFBUతో చర్చించడానికి అంగీకరించాయి. 2023లో, సోమవారం నుండి శుక్రవారం వరకు పని సమయాన్ని 40 నిమిషాలు పెంచి మిగిలిన శనివారాలను సెలవుగా ప్రకటించాలని అంగీకరించారు. ఇది ప్రభుత్వానికి సిఫార్సు చేయబడింది, కానీ 2 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆమోదం పెండింగ్లో ఉంది. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో, UFBU 24 , 25 మార్చి, 2025న 2 రోజుల సమ్మెకు కాల్ చేసింది. ఆ సమయంలో, ప్రభుత్వం ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తున్నట్లు తెలిపి, సమ్మెను వాయిదా వేసింది.

కానీ, ఇప్పటికీ ప్రభుత్వం ఆమోదం ఇవ్వలేదు. అందువల్ల, UFBU వివిధ నిరసన కార్యక్రమాల ద్వారా, 27012026న సమ్మెకు కాల్ చేసింది. RBI, LIC, GIC వంటి ఆర్థిక సంస్థలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, స్టాక్ ఎక్స్చేంజ్లు, మనీ మార్కెట్, విదేశీ మారకం లేదా డిజిటల్ బ్యాంకింగ్ సేవలు శనివారాలు మరియు ఆదివారాలు సెలవుగా ఉన్నాయి. బ్యాంకుల్లో ఇప్పటికే 2వ, 4వ శనివారాలు సెలవుగా ఉన్నాయి. కాబట్టి, సోమవారం నుండి శుక్రవారం వరకు పని సమయాన్ని పెంచి, మిగిలిన శనివారాలను సెలవుగా ప్రకటించడం వల్ల బ్యాంకు ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. భారతదేశంలో బ్యాంకింగ్ రంగంలో నేడు 98% కంటే ఎక్కువ బ్యాంకింగ్ లావాదేవీలు డిజిటల్ మార్గాల ద్వారా జరుగుతున్నాయి. బ్యాంకు ఉద్యోగులు, అధికారులు తమకు మాత్రమే వివక్ష చూపిస్తున్నారని భావిస్తున్నారు. కాబట్టి, 27012026న సమ్మెకు కాల్ చేయవలసి వచ్చింది. బ్యాంకు ఖాతాదారులు సహకరించాలని కోరుతున్నాము అని అన్నారు.



## నేడు కూచిపూడి నాట్య కళాశాల వారి కూచిపూడి నాట్య కళా ప్రదర్శన

జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామంలో గురువారం శ్రీ సీతారామ కళ్యాణ మండపం వద్ద భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చుక్క అక్కులు తాత తీర్థ మహోత్సవం సందర్భంగా రాత్రి 8 గంటలకు ప్రసన్న కూచిపూడి నాట్య కళాశాల వారిచే కూచిపూడి నాట్యం ప్రదర్శించబడునని గ్రామ పుర ప్రజలు అందరూ విచ్చేసి చిన్నారులలో ఉన్న నాట్యకళకు వారికి ప్రోత్సాహం అందిస్తూ కార్యక్రమాన్ని తిలకంచి విజయవంతం చెయ్యాలని తీర్థం సందర్భంగా భారీ అన్నసమారాధన కూడా ఏర్పాటు చెయ్యడం జరిగిందని సీతరామ కళ్యాణమండపం యజమాని గండి నోమోబాబు తెలియజేసారు.

## తెలంగాణ గిరిజన ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున ఘన సన్మానం



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ గిరిజన ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శంకర్ తరపున, టీపిఆర్టియు కోశాధికారిగా ఎంపికైన వి.సోమనాథ్, తెలంగాణ తపస్సు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రామ్ గోపాల్ ను, అలాగే ద్వారకపూరి కాలనీ, ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న లిబియా నాయక్ ను ఉద్యోగ సంఘాల తరపున సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కె.శంకర్, వర్త్య శంకర్, J.లక్ష్మణ్, k రమేష్ నాయక్, తారా సింగ్, వి.రాములు నాయక్, పండరి నాయక్, యం.వెంకటేష్, శంకర్, పిడి రామచందర్ తదితర గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం ముగిసిన అనంతరం, ఇలాంటి గౌరవప్రదమైన సందర్భంలో గిరిజన సమాజానికి సేవలందిస్తున్న వారిని సన్మానించడం ఎంతో హర్షణీయమైన విషయం అని వారు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

## మేడ్చల్ జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

జయభేరి, మేడ్చల్ :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ జిల్లాలో ఎల్లంపేట్, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఎల్లంపేట్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు భారత్ బైబిల్ కాలేజీలో, అలియాబాద్ ఎన్నికల నామినేషన్ దాఖలుకు మున్సిపల్ కార్యాలయాలో ఏర్పాట్లు చేయగా, మూడు చింతలపల్లి నామినేషన్ దాఖలకు ముదుచింతలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు. బైబిల్ కాలేజీలో మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో మూడు అంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.

## గమ్యం చేరాలంటే విద్యార్థికి
# చదువే ఒక ఆయుధం

జయభేరి, చింతపల్లి :



బుధవారం చింతపల్లి మండలం పరిధిలోని వింజమూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి వాటిని సహకారం చేసుకోవాలంటే కష్టపడి ఇష్టంగా చదివి పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని మనం గమ్యం చేరాలంటే మనకున్న ఆయుధం చదువని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం జరుగుతుంది దీనిలో భాగంగా ఈ మెటీరియల్ ను నల్లగొండ రంగారెడ్డి మేడ్చల్ హైదరాబాద్ యాదాద్రి భువనగిరి లాంటి జిల్లాలో కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించడం గర్వంగా ఉందనీ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అన్నారు.

అనంతరం విద్యార్థులు ఏకాగ్రతతో ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ఆన్లైన్ గేమ్ లకు ఇతర విష సంస్కృతికి దూరంగా ఉంటూ తల్లిదండ్రుల శ్రమను వృధా పోకుండా పాఠశాలకు గ్రామానికి విద్యను బోధించే గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా జీవితాన్ని మలుచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు నేటి సమాజంలో చాలామంది చెడుకు తొందరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకునే పరిస్థితి నెలకొందని వాటన్నిటిని నియంత్రించాలంటే విద్యార్థి దశ నుండే మనం మారుతూ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత విద్యార్థుల పైన ఉందని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు.

అనంతరం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు చేతుల మీదగా విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందించడం జరిగింది* కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు విఆర్ఆర్ ఫౌండేషన్ నెంబర్ ఆరేకంటి మురళి పాఠశాల ఉపాధ్యయులు రమేష్ లక్ష్మణ్ మోహన్ లాల్ యాదగిరి విద్యార్థి విద్యార్థి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పులి సంచారం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జయభేరి, తుర్కపల్లి, జనవరి 28 :



తుర్కపల్లి మండలంలో పులి సంచారం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్, దయ్యం బండ తండా గ్రామాల్లో సర్పంచ్ ,వార్డు సభ్యులు, రైతులతో కలిసి గ్రామంలో ఇటీవల సంచరిస్తూ పశువులపై దాడి చేసి చంపుతున్న పులికి సంబంధించి, దాడి చేసిన ప్రదేశంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో పులి సంచారం ఉన్నదని, ప్రజా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆ పులి దురదృష్టవశాత్తు మహారాష్ట్రలోని తప్పేశ్వర్ అడవి నుండి తప్పించుకుందని గత పది రోజులుగా తుర్కపల్లి, రాజాపేట యాదగిరిగుట్ట, మండల ప్రాంతాల్లో సంచరిస్తుందని అన్నారు. అటవీశాఖ అధికారులు బోనులను, ఏరలను, డ్రోన్లను, ఇతర సాంకేతిక పద్ధతులను ఉపయోగించి పులిని తిరిగి రిజర్వ్ ఫారెస్ట్ లోకి పంపడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పులి ఏ మనుషులనైనా దాడి చేయదని, కేవలం పశువుల పైన మాత్రమే దాడి చేస్తుందని అన్నారు. కావున పశువుల మేపు వారు రైతులు కొంచెం అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళలో బయటకు వెళ్ళరాదని అన్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 పులుల సంరక్షణ నిబంధనల ప్రకారం ఏ వ్యక్తికి పులికి హాని చేసే హక్కు లేదని ఆయన వివరించారు. పులి జాతీయ జంతువు కాబట్టి దానికి ఏ విధమైన హానె కలిగించిన, అది జాతీయ స్థాయిలో తీవ్రమైన నేరం అవుతుందని, అందుకు బాధ్యులైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు రక్షితంగా మండల ప్రాంతం నుండి వెళ్లిపోయే వరకు గ్రామస్తులు రైతులందరూ ఓపికగా ఉండాలని భయాందోళనలకు గురి కావద్దని, అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, తుర్కపల్లి ఎస్సై మహమ్మద్ తాకియోద్దీన్, డి ఎఫ్ ఆర్ ఓ రమేష్ నాయక్, ఇతర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మన్యం కొండ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- కోటకద్ర నుండి పల్లకిలో గుట్ట పైకి స్వామి వారి ఊరేగింపు
- సాంప్రదాయ రీతిలో అళ హరి వంశీయుల ఇంటి నుండి బయలుదేరిన స్వామి వారు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా సాంప్రదాయ రీతిలో కోటకద్ర గ్రామంలోని అళహరి వంశీయుల ఇంటి నుండి స్వామివారిని పల్లకిలో గుట్టపైన దేవస్థానం వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరినామశ్చరణ ల మధ్య స్వామి వారి ఊరేగింపు ముందుకు కదిలింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు కోలాటాలు, భజనలు చేశారు. దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి వంశీయులైన అళహరి మధుసూదన్ కుమార్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ పల్లకి సేవను ప్రారంభించారు. పూల అలంకరణలో స్వామివారు భక్తులకు పల్లకిలో ఊరేగిస్తూ దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమం తో కోటకద్రలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని రంగురంగుల, విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.

# భారీగా బిఆర్ఎస్ లోకి చేరికలు

జయభేరి, దేవరకొండ :



దేవరకొండ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన మద్దిమడుగు సైదులు తోపాటు 120కుటుంబాలు బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, మున్సిపాలిటీ ఎలక్షన్స్ ఇంచార్జ్ పాల్వాయి స్రవంతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు.పట్టణ ప్రాంతాల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని, పారిశుద్ధ్యం నుంచి ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒక్కటి కూడా లేదన్నారు.ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతూ మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందన్నారు అని ఆయన అడిగారు.ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి, ఇచ్చిన నిధులు వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ చేశారు.పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని, అదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కలిసికట్టుగా పోరాడి ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది కానీ ఇప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేరలేదు అని ఆయన తెలిపారు.పట్టణాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది అని ఆయన తెలిపారు.ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు కాబట్టే.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ పాల్వాయి స్రవంతి, కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, వేముల రాజు, రజియాసుల్తానా, ఇలియాస్ పటేల్, జనీబాబ, జాఫర్, ఆఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కేశ్వాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

- మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

జయభేరి, శామీర్ పేట :



మున్సిపల్ ఎన్నికల్లో కారు జోరు పెంచాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచించారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశ్వాపూర్ గ్రామంలో తొలిరోజు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన బుట్టంగారి మాధవరెడ్డి అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా మందగించినదని ఆరోపించారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో బిఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిల్లా రాందాస్ అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రాందాస్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జెల నాగేష్, యువ నాయకులు డా. భద్రారెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఇస్తరి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తీదేడు గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా చూడాలి

- గ్రామ నర్సరి, గ్రామ అవసరాల కోసం ఇట్టి భూమిని కేటాయించాలి
- ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తీదేడు గ్రామ సర్పంచ్

జయభేరి, చింతపల్లి :



చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని తహాశీల్దార్ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమి గ్రామ నర్సరీ మరియు గ్రామ అవసరాల కోసం కేటాయించాలని అన్నారు.తీదేడు సర్వే నెంబర్ 3/61/ఆ లో 20 గుంటల భూమి నాకు ఉందని 24 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ తరుపున వేసిన బోరు పైపులైను చుట్టూ కడీలు నాటి భూమిని ఇప్పుడు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ భోరు ఉన్న భూమి నాదని కబ్జా చేయడం సమంజసం కాదన్నారు.అడ్డదారిలో ప్రభుత్వ భూమిని పోజిషన్ సర్టిఫికెట్ లేకున్నా పాసు పుస్తకం సంపాదించుకొని ప్రభుత్వం భూమి ఎక్కడ కాలిగా ఉంటే అక్కడ కబ్జా చేసుకోని ఇతరులపై దౌర్జన్యానికి పాలు పడుతున్న దాసరి మారయ్య పై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్, బొడ్డు పార్వతమ్మ, గంటెల అలివేలు సోమయ్య, రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు, గ్రామస్తులు మర్రు రామారావు, సోనగంటి గొవర్ధనాచారి, మర్రు శ్రీనివాస రావు, కాయితి బచ్చిరెడ్డి, వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల సత్తయ్య, వీరమల్ల జగదీష్, కాయితి బుచ్చిరెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, మెండె రాములు, తదితరులు పాల్గొన్నారు.



## బహుజన మహనీయుల క్యాలెండర్ ఆవిష్కరణ

జయభేరి, హన్మకొండ :

హన్మకొండ జిల్లా కోర్ట్ లో సాయిని నరేందర్ అడ్వికెట్ ఆధ్వర్యంలో బహుజన మహనీయుల క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హన్మకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యం సీనియర్ న్యాయవాది, న్యాయవాది డాక్టర్ జీలకర, శ్రీనివాస్, అద్వకేట్ పంచగిరి బిక్షపతి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో vck పార్టీ విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర యువత అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్, అనుమకొండ జిల్లా అధ్యక్షులు కన్నాల రవి, చాపర్తి గాడ్గే, బాబా బీసీ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



## మండల స్థాయి ప్రతిభ పరీక్షల నిర్వహణ

జయభేరి, చందంపేట :

చందంపేట మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించిన తదుపరి సర్టిఫికెట్స్ బహుమతి ప్రధాన కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లీలారాణి మాట్లాడుతూ ప్రతిభా పరీక్షలు నైపుణ్యాలను పెంచుతాయని వారిలో విజ్ఞానాన్ని సృజనాత్మకతను, స్నేహభావమును నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మండల స్థాయిలో ఎన్నికైన ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయికి వెళ్తారని అక్కడ కూడా వారు విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. చందంపేట కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ గోవిందు కొండయ్య, రమాదేవి, ఎం చంద్రశేఖర్ రామచంద్రు, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్య హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



జయభేరి, దేవరకొండ :

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో కళాశాలలోని భాగ్య హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ & మెంటల్ హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ.. ఇలాంటి మెడికల్ క్యాంపు ల వలన విద్యార్థులకు ఆరోగ్యపరమైన అనేక సమస్యల గురించి ఎంతో సమాచారం లభిస్తుందని పేర్కొంటూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్, సభ్యులను అభినందించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రంజిత్ కుమార్ బి.వి దేవరకొండ ఏరియా హాస్పిటల్ మాట్లాడుతూ శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు సంబంధించిన ఎంతో విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అధ్యాపకులకు అందించారు .తదనంతరం హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు, అకాడమిక్ కోఆర్డినేటర్ స. లింగమయ్య, భాగ్య హెల్త్ క్లబ్ మెంబర్లు వి. వెంకటేష్, బి.కమల, తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప వాటర్ సొల్యూషన్ షాపును ప్రారంభించిన కోర్ర చందు నాయక్

జయభేరి, కొండమల్లేపల్లి :

కొండమల్లేపల్లి చౌరస్తాలో అయ్యప్ప వాటర్ సొల్యూషన్స్ సేల్స్ అండ్ సర్వీస్ నూతన షాపు ప్రారంభోత్సవనికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్ చేతుల మీదుగా మొదటి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అనంతరం కొర్ర చందు నాయక్ మాట్లాడుతూ.. యువత ఎవరో వచ్చి ఏదో చేస్తారని నమ్ముకోకుండా వాళ్ల సొంత ఆలోచనతో వాళ్ళ కాళ్ళపై వాళ్లు నిలబడి ముందుకెళ్లాలి ప్రొప్రైటర్ క్రాంతి కుమార్ కి చందు నాయక్ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. షాప్ యజమానులు చందు నాయక్ కి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, అనుచరుడు కంటి వైద్యులు శివ, జనసేన పార్టీ నాయకులు పిట్ల సిద్ధు, జనసేన పార్టీ చింతపల్లి అధ్యక్షులు శివ, యూట్యూబ్ స్టార్ ఆర్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## పోతారాజు అశోక్ కు కాంస్య పతకం

- ఉదయ్ పూర్ మీట్ లో సాధించిన పతకం
- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు, స్నేహితులు

జయభేరి, పరకాల జనవరి 28:

ఉదయ్‌పూర్‌లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఫైర్ సర్వీస్ కంట్రోల్ బోర్డు మీట్ -2026లో 5 కిలోమీటర్ల పరుగుపందెం విభాగంలో హనుమకొండ జిల్లా, పరకాల మండలం, నాగారం గ్రామానికి చెందిన పోతరాజు అశోక్ కాంస్య పతకం సాధించారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య అశోక్ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని గ్రామస్తులు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు.ఈ ఘనత సాధించిన అశోక్ పట్ల నాగారం గ్రామ ప్రజలు, స్నేహితులు అశోక్‌కు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయన విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సొంత గూటికి చేరిన నాయకులు

- బీఆర్ఎస్ లో జోష్



జయభేరి, పరకాల, జనవరి 28:

పరకాల పట్టణం 1వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు బండారి సుగుణాకర్, 5వ వార్డుకు చెందిన యాట ప్రశాంత్ లు బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాము తిరిగి సొంత గూటికి చేరుతున్నామని చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ ల పంపిణీ




జయభేరి, తుర్కపల్లి, జనవరి 28 :


తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ సోమల వెంకటేష్, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ లు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము చదువుకున్న ఇదే పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా గర్వంగా ఉందని అన్నారు. విద్యనే సమాజాభివృద్ధికి పునాది అని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. మహనీయుల ను ఆదర్శంగా తీసుకొని వారు అడుగుజాడల్లో నడుస్తూ మంచి విలువలు అలవర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల అవసరాల పై గ్రామపంచాయతీ ప్రత్యేక దృష్టి సారించిందని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు.

## ఇంటి పన్నులను చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి



జయభేరి, తుర్కపల్లి, జనవరి 28 :

గ్రామంలో ఇంటి పన్నులను చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీల్లో మొలకలపల్లి కోనాపురం గ్రామాలు నేటి వరకు 90 శాతం ఇంటి పనులు వసూలు చేసి మండలంలో కాకుండా జిల్లాలో అధికంగా ఇంటి పన్నులు వసూలు చేసి నెంబర్ వన్ గా నిలిచినట్టు తెలిపారు ఇంటి పన్నుల వసూలుకు సహకరించిన గ్రామ సర్పంచులు చాడ భాస్కర్ రెడ్డి, బానోతు బుల్లి , పంచాయితీ కార్యదర్శులు కే నాగరాజు, కే సందీప్ రెడ్డి, కారోబార్ శ్రీశైలం ను అభినందించారు. ఇదే తరహా మిగతా 31 గ్రామపంచాయతీలు కూడా ఈ రెండు గ్రామపంచాయతీలను స్ఫూర్తిగా తీసుకొని ఇంటి పనులు వసూలు చేయాలని అన్నారు. ఇప్పటివరకు మండలంలో 52 శాతం మాత్రమే పన్నులు వసూలు అయినట్టు తెలిపారు. కావున అందరూ త్వరగా నిర్దేశించిన లక్ష్యాన్ని పన్ను వసూలు చేసి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



# 'కింగ్ 100'లో టబు


సినీరంగంలో కొన్ని కాంబినేషన్‌లు ఎవర్‌గ్రీన్. వాటిలో నాగార్జునటబు జోడీ ఒకటి. 'నిన్నే పెళ్లాడతా' 'ఆవిడా మా ఆవిడే' చిత్రాల ద్వారా వీరిద్దరు హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. వ్యక్తిగతంగా కూడా ఎన్నో ఏళ్లుగా ఇద్దరి మధ్య చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో నాగార్జున వందో చిత్రంలో సీనియర్ నటి టబు కీలక పాత్రలో నటించనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ విషయమై నాగార్జున తాజా ఇంటర్వ్యూలో స్పందించారు. తన వందో సినిమా గురించి తెలుసుకొని అందులో నటించడానికి టబు ఆసక్తికనబరుస్తున్నదని చెప్పారు. టబు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తొలినాళ్ల నుంచి తనకు మంచి మిత్రురాలని నాగార్జున గుర్తు చేశారు. తన వందో సినిమాలో యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రత్యేకంగా ఉంటాయని, ఎలాంటి గ్రాఫిక్స్ ఉపయోగించకుండా రియల్ ఫీల్‌తో తెరకెక్కించబోతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచుల్లో మార్పులొచ్చాయని, వాస్తవికతకు దగ్గరగా ఉండే చిత్రాల్ని బాగా ఇష్టపడుతున్నారని నాగార్జున అభిప్రాయపడ్డారు. నాగార్జున వందో చిత్రానికి 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ రూపొందిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్నది. ఇందులో ముగ్గురు కథానాయికలుంటారని, టబు కీలకమైన అతిథి పాత్రలో నటించే అవకాశం ఉందని సమాచారం.

# ముంబయి మాఫియా నేపథ్యంలో?



అగ్ర హీరో బాలకృష్ణ తన 111వ చిత్రం కోసం సిద్ధమవుతున్నారు. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కించబోతున్న ఈ చిత్రానికి గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' వంటి హిట్ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో ఇప్పటికే అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా కాన్సెప్ట్ విషయంలో భిన్న కథనాలు ప్రచారంలో వచ్చాయి. భారీ విజువల్ హంగులతో రూపొందనున్న సోషియో ఫాంటసీ చిత్రమని వార్తలొచ్చాయి. తాజాగా ఈ సినిమా కథాంశం గురించి ఆసక్తికరమైన అప్‌డేట్ బయటికొచ్చింది. ముంబయి మాఫియా నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు గోపీచంద్ మలినేని ఈ కథను తయారుచేశారట. ఇందులో బాలకృష్ణ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. మార్చి తొలివారంలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

# మిమి చక్రవర్తి కి చేదు అనుభవం



పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖ నటి, టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి పోలీసులను ఆశ్రయించింది. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని ఒక జిల్లాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు వేదికపైనే తనను వేధించారని, తన కార్యక్రమం బలవంతంగా ఆపారని, అందరి ముందు అవమానించారని నటి మిమి చక్రవర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని నయాగ్రామ్‌లోని బోంగాన్ నగరంలో ఇటీవల ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. మిమి చక్రవర్తిని అతిథిగా ఆహ్వానించారు. అయితే నటి మిమి ప్రదర్శన ఇస్తుండగా వేదికపైకి ఎక్కిన నిర్వాహకులలో ఒకరైన తన్మయ్ శాస్త్రి, ప్రదర్శనను ఆపమని ఆమెను బలవంతంగా కిందకు దించాడు. 'ఆపు, ఇక్కడి నుండి వెళ్లిపో' అని పరుషంగా మాట్లాడాడని మిమీ ఫిర్యాదులో పేర్కొంది. అయితే షో నిర్వాహకులు మాత్రం వేరే విషయం చెబుతున్నారు. పోలీసులు స్టేజ్ షోకు అర్ధరాత్రి 12 గంటల వరకు మాత్రమే అనుమతి ఇచ్చారు. నటి దాదాపు గంట ఆలస్యంగా షోకి రావడమే కాకుండా, వేదికపై చాలా సమయం కూడా తీసుకుంది. పోలీసు నిబంధనల కారణంగా షో ఆపమని నటిని కోరినట్లు వారు తెలిపారు. నిర్వాహకులు కూడా తాము ఎలాంటి హింసకు పాల్పడలేదని లేదా నటితో అవమానకరమైన రీతిలో ప్రవర్తించలేదని చెప్పారు. బదులుగా, నటి బౌన్సర్లు మాతో అనుచితంగా ప్రవర్తించారని వారు వాపోయారు. అయితే ఈ ఘటనపై నటి మిమి చక్రవర్తి ఒక ఇమెయిల్ ద్వారా బొంగాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కూడా దర్యాప్తు ప్రారంభించారు. అంతేకాదు ఈ సంఘటన గురించి సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేసింది నటి. అయితే దీనిపై నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. కొందరు ఆమెకు సపోర్టుగా నిలుస్తుంటే మరికొందరు మాత్రం నెగెటివ్ కామెంట్స్ పెడుతున్నారు. మిమి చక్రవర్తి బెంగాలీ చిత్ర పరిశ్రమలో చాలా ప్రజాదరణ పొందిన నటి. మాజీ టీఎంసీ ఎంపీ కూడా. బెంగాలీ చిత్రాలతో పాటు, మిమి ఒక బాలీవుడ్, బంగ్లాదేశ్ చిత్రాల్లోనూ మిమి నటించింది.

# షూటింగ్ నుంచి పంపించేశారు..



బాలీవుడ్ బ్యూటీ మన్నారా చోప్రా చాలా మందికి తెలిసే ఉంటుంది. ఆమె గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కజిన్ సిస్టర్. ఇక మన్నార్ చోప్రా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, పంజాబీ సినిమాల్లో నటించింది. తెలుగులో ప్రేమ గీమ జాంత నై అనే సినిమాతో పరిచయం అయ్యింది. ఆతర్వాత సునీల్ జక్కన్న, సాయి ధరమ్ తేజ్ తిక్క సినిమాల్లో నటించింది. అలాగే రోగ్, సీత సినిమా లో నటించింది. ఇప్పుడు తిరగబడరా సామి అనే సినిమాలో చేస్తుంది. సినిమాలతో పాటు రియాల్టీ షోలలోనూ కనిపిస్తూ ఆకట్టుకుంటుంది. పలు ప్రకటనల్లో కూడా నటించింది మన్నార. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకుంది ఈ బ్యూటీ. ముఖం మీద మొటిమల కారణంగా ఓ ఒక పెద్ద అవకాశాన్ని కోల్పోయానని తెలిపింది. కొంతమంది నటీమణులు ఫెయిర్‌నెస్ క్రీమ్ ప్రకటనల్లో నటించడానికి ఇష్టపడరు. అయితే మన్నారా చోప్రా అలా కాదు. ఫెయిర్‌నెస్ క్రీమ్ ప్రకటనలో నటించేందుకు చాలా ఆసక్తి చూపిస్తుంది. అందుకోసం చాలా రౌండ్స్ ఆడిషన్ కూడా ఇచ్చింది. అయితే ఎట్టకేలకు ఓ ఫెయిర్‌నెస్ క్రీమ్ యాడ్ లో నటించే ఛాన్స్ అందుకుంది. అయితే ఆ యాడ్ షూట్ చేసే సమయానికి తన మొఖంపై మొటిమలు వచ్చాయట. ఆమె మాట్లాడుతూ.. షూట్‌కి ముందు రోజు రాత్రి నా నుదిటిపై మొటిమ వచ్చింది. తెల్లవారుజామున నాలుగు గంటలకు యాడ్ షూటింగ్‌కి వెళ్లినప్పుడు మొటిమలు ఎక్కువయ్యాయి. నేను వాటిని కనిపించకుండా చేద్దాం అని ప్రయత్నించాను కానీ సాధ్యం కాలేదు. దాంతో నన్ను అక్కడి నుంచి పంపించేశారు. ఇది నాకు చాలా బాధ కలిగించింది. అదే నా జీవితంలో మొదటి రిజక్షన్ అని మన్నారా చోప్రా తెలిపింది ఆ రోజు మన్నారా చోప్రా ఇంటికి వెళ్లి కన్నీళ్లు పెట్టుకుంది. మొటిమల కారణంగా ఓ గొప్ప అవకాశాన్ని చేజార్చుకున్నానని చాలా బాధపడిందట. మన్నారా చోప్రా హిందీ బిగ్ బాస్ 17 షోపాల్గొంది. ఆ షోలో ఆమె 2వ రన్నరప్‌గా నిలిచింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో 38 లక్షల మంది ఈ ముద్దుగుమ్మను ఫాలో అవుతున్నారు.

# హిందీలో రాయ్‌లక్ష్మీ రివేంజ్ డ్రామా 'జనతాబార్'..!




తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ రాయ్‌లక్ష్మీ. ఈ బ్యూటీ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం జనతా బార్. రమణ మొగిలి దర్శకత్వం వహించిన ఈ మూవీ గతేడాది తెలుగు, తమిళ భాషల్లో విడుదలై మంచి రెస్పాన్స్ రాబట్టుకుంది. స్పోర్ట్స్‌ను కెరీర్‌గా ఎంచుకున్న మహిళలపై ఆ స్పోర్ట్స్ ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న లైంగిక వేధింపులకు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ నేపథ్యంలో తెరకెక్కింది జనతా బార్. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ మూవీ కన్నడలో కూడా మంచి టాక్ తెచ్చుకుంది. తన సోదరికి జరిగిన అన్యాయాన్ని బయటపెట్టి ప్రతీకారం తీర్చుకునే నేపథ్యంలో సాగే ఈ మూవీ థియేట్రికల్ రన్ పూర్తయ్యాక ఓటీటీలో కూడా సందడి చేయనుంది. కాగా ఇక హిందీలో కూడా సందడి చేయనుంది జనతా బార్. ఈ మూవీని కేరళ, హిందీ ప్రేక్షకుల కోసం విడుదల కానుంది. మరింత ఎక్కువమందికి చేరువేయ్యేలా మేకర్స్ ఈ డెసిషన్ తీసుకోవడంతో రెస్పాన్స్ ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. అశ్వర్థ నారాయణ సమర్పణలో రోచి శ్రీ మూవీస్ సంస్థ పతాకంపై రమణ మొగిలి, తిరుపతి రెడ్డి బీరం ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీలోఅమీక్షా పవర్, అమన్ ప్రీత్ సింగ్, శక్తికపూర్, ప్రదీప్‌రావత్, అనూప్‌సోని, విజయ్‌భాస్కర్, మిర్చి మాధవి, రమ్య కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వినోద్ యజమాన్య సంగీతం అందించాడు. సిరాజ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యహరించాడు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**